తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
6 సెప్టెంబర్ 2025



Follow :



# నిమజ్జనానికి వేళాయే

## నేడే మహా గణనాథుడి నిమజ్జనం!

### గణనాథుడికి ఘనమైన వీడ్కోలు కోసం గ్రేటర్ సిద్ధం

- శోభాయాత్ర సాఫీగా జరిగేలా ప్రభుత్వ చర్యలు
- ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం మధ్యాహ్నం 1:30 లోపు
- ట్రై కమిషనరేట్‌లో 30,000 సిబ్బంది, బల్దియాలో 15,000 మంది
- 259 క్రేన్లు, కృత్రిమ కొలనుల ఏర్పాటు
- ట్రాఫిక్ బందోబస్తులో 3,200 మంది సిబ్బంది

**ట్రాఫిక్ ఆంక్షలు**
సమయం: సెప్టెంబర్ 6 ఉదయం 6:00 గంటల నుంచి సెప్టెంబర్ 7 సాయంత్రం 10:00 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు.

**నియంత్రణ:**
2 డ్రోన్లు, 40 హైరెజ్ల్ కెమెరాలు, 13 కంట్రోల్ రూంలతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షణ.

**మార్గాలు:**
బాలాపూర్ నుంచి చార్మినార్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్‌బండ్ మీదుగా నెక్లస్ రోడ్.
సికింద్రాబాద్ నుంచి ప్యాట్నీ, ప్యారడైజ్, రాణిగంజ్, కర్మలామైదాన్ మీదుగా ట్యాంక్‌బండ్.
టోలిచౌకి, మెహదీపట్నం నుంచి ఖైరతాబాద్ మీదుగా నెక్లస్ రోడ్.

**వాహన నియమాలు:**
విగ్రహాలు లేని వాహనాలకు అనుమతి లేదు. పదివేలకు పైగా టస్కర్ వాహనాలు, సుమారు 10 లక్షల మంది భక్తులు పాల్గొనే అవకాశం.

**అదనపు సౌకర్యాలు**
**మెట్రో రైలు:** ఉదయం 6:00 గంటల నుంచి అర్ధరాత్రి 1:00 గంట వరకు సేవలు.
**ఆర్టీసీ బస్సులు:** కాచిగూడ, రాంనగర్, కొత్తాపేట, మల్కాజిగిరి తదితర ప్రాంతాల నుంచి ట్యాంక్‌బండ్‌కు బస్సులు.
**పర్యవేక్షణ:** 250 సీసీ కెమెరాలు, 6 డ్రోన్లతో నిమజ్జన మార్గాల పర్యవేక్షణ. డీజేలకు అనుమతి లేదు.
**మద్యం నిషేధం:** సెప్టెంబర్ 6 ఉదయం 6:00 గంటల నుంచి 7 సాయంత్రం 6:00 గంటల వరకు మద్యం, కల్లు విక్రయాలు నిషేధం.

*పదకొండు రోజులపాటు భక్తుల ఘనమైన పూజలు అందుకున్న గణనాథులు.. నేడు గంగమ్మ ఒడికి చేరేందుకు సిద్ధమయ్యాయి.. వాడవాడలా కొలువుదీరిన గణపయ్యలకు.. వీడ్కోలు పలికేందుకు భక్తులు సిద్ధమయ్యారు. గల్లీ నుంచి మొదలు అన్ని ప్రధాన రహదారుల్లో గణేష్ శోభాయాత్ర ఇవాళ తెల్లవారుజాము నుంచే కన్నుల పండువగా మొదలై.. సాగర తీరంవైపు సాగనుంది.. ప్రత్యేక అలంకరణలు, భజన సంకీర్తనలు, డప్పు వాయిద్యాలు, తీన్మార్ స్టెప్పుల మధ్య వెళ్లిరావయ్యా.. మా గణపయ్యా అంటూ భక్తులు బై..బై చెప్పనున్నారు.. ఇక వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేలా.. వివిధ శాఖలకు చెందిన అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ట్రై కమిషనరేట్ పరిధిలో మొత్తం 50 వేలకు పైగా సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. హుస్సేన్సాగర్ వద్ద జరిగే నిమజ్జన కార్యక్రమానికి వచ్చేవారికి లోటుపాట్లు కలగకుండా జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్, ఆర్టీసీ శాఖలు భారీ ఏర్పాట్లు చేశాయి.*

హైదరాబాద్, సెప్టెంబర్ 04(జనం సాక్షి): ➤ 6లో..



**శోభాయాత్ర ఏర్పాట్లు**
శోభాయాత్ర సజావుగా సాగేందుకు రూ.30 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు తెలిపారు. హుస్సేన్ సాగర్, సరూర్‌నగర్, ఇతర 33 చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఖైరతాబాద్, బాలాపూర్ శోభాయాత్రల కోసం రోడ్ల మరమ్మతులు పూర్తి చేశారు. గ్రేటర్ పరిధిలో ఇప్పటివరకు 1.50 లక్షల విగ్రహాలు విజయవంతంగా నిమజ్జనం అయ్యాయి.

# ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలి

## పోటీ సెంటర్లను రద్దు చేయాలి

- కొత్త దరఖాస్తులు తీసుకోవడం వెంటనే ఆపాలి
- తాండూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పీఏకు వినతిపత్రం
- కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలి

➤ 6లో..




# అంకిత భావంతో పనిచేసి ఉన్నతస్థాయికి చేరాలి

- ఉత్తమ ఉపాధ్యాయ దంపతులకు సన్మానం
- సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

పెద్దేముల్, సెప్టెంబర్ 4 (జనం సాక్షి): వికారాబాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన భాగ్యలక్ష్మి సంతోష్ కుమార్‌ల దంపతులను శుక్రవారం మంబాపూర్, కొండాపూర్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వీరప్ప, గోబ్ర్యా నాయక్ సన్మానించారు. శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గోబ్ర్యా నాయక్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు జన్మనిస్తే ➤ 6లో..



# ఎట్టకేలకు 'ఉత్తమ గురువుల గుర్తింపు'

- రెండేళ్లుగా ఆదమరిచిన విద్యాశాఖ
- ఎట్టకేలకు 16 మంది ఉత్తమ గురువుల గుర్తింపు
- మండల ఉత్తమ ఉపాధ్యాయులకు నేడు సన్మానం

➤ 6లో..

# ఇందిరమ్మ ఇండ్లను నాణ్యతతో నిర్మించుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్

➤ 6లో..



## ఘనంగా వినాయక స్వామి నిమజ్జనం



**దోమ సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** పరిగి నియోజకవర్గం దోమ మండల కేంద్రంలో తొమ్మిది రోజుల గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గణపతి నిమర్జనం ఘనంగా నిర్వహించారు.. అనంతరం అర్చకులు జోషి గణేష్ పూజ భక్తులకు తీర్ధప్రసాదాలు ఇచ్చారు. పూజా కార్యక్రమంలో కావలి శ్రీనివాస్ వినాయక స్వామి విగ్రహ ప్రదాత పూలమాల ధరించారు ఈ కార్యక్రమంలో అర్చకులు జోషి గణేష్, శివ కుమార్ రెడ్డి, శ్రీశైలం, శ్రీకాంత్, నవీన్, నరేష్, శ్రీకర్, ప్రశాంత్, భక్తుల తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు

- మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య



**దోమ సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని రాకొండ మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య, అన్నారు.రాకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గులు వేసి ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద ప్రజల సంక్షేమ మే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు మజ్జిగ వెంకటయ్య, చాపల శ్రీనివాస్, కొత్త చంద్రయ్య, బండి వెంకటయ్య, ఖాజామియా , మజ్జిగ రాములు,కావాలి రామచంద్రయ్య, , కావలి లక్ష్మయ్య, చాపల నవీన్,మజ్జిగ మహేష్, కొత్త అంజయ్య, వడ్ల రవీందర్, మజ్జిగబంధ్యయ్య,విజయ్ సింగ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## జయప్రకాశ్ నగర్ కాలనీలో మిలాద్-ఉన్-నబి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**అబ్దుల్లాపూర్మెట్, సెప్టెంబర్ 5(జనంసాక్షి):** మిలాద్-ఉన్-నబి పుట్టినరోజు సందర్భంగా జయప్రకాశ్ నగర్ కాలనీలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి పెద్ద అంబర్ పేట్ 1వ వార్డు మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ హాజరై, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.కాలనీ పెద్దలు, హిందూ సోదరులు, మైనారిటీ నాయకులు షేక్ లాల్ మొహమ్మద్, షేక్ చిన్న జహంగీర్, పెద్ద జహంగీర్, సయ్యద్ పాషా, నిజాం, మస్తాన్ వలి, అన్వర్, షేక్ జానీ, ఫయాజ్, మహమూద్, సయాదిస్మైల్, సయ్యద్ ఇస్మాయిల్, రియాజ్, అజహర్, రంజాన్ అలీ, షబ్బీర్ పాల్గొన్నారు. అలాగే యువతలో సమీర్, సమీర్, ఇఫ్ఫామ్, రజాక్ ఇతరులు చురుకుగా సహకరించారు.ఈ సందర్భంగా హిందూ-ముస్లిం సోదరులు కలిసి సహపంక్తి భోజనాలు చేసి, సౌహార్ద వాతావరణాన్ని ప్రతిబింబించారు.



# రింగ్ రోడ్డు నుండి వ్యవసాయ భూములను కాపాడండి

- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించిన రైతులు



**కేశంపేట్ , సెప్టెంబర్ 5 (జనంసాక్షి) :** రీజినల్ రింగ్ రోడ్డు నుండి తమ వ్యవసాయ భూములను కాపాడాలని కోరుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు తొమ్మిది రేకుల,నిర్ధవెల్లి గ్రామాలకు చెందిన రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం మండలంలోని తొమ్మిది రేకుల, నిర్ధవెల్లి గ్రామాల మీదుగా రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టేందుకు ప్లాన్ రూపొందించడంతో రైతులు ఎమ్మెల్యే ను కలిశారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం 70 సర్వే నెంబర్లను ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సర్వే నెంబర్లలో అర ఎకరం, ఎకరం పొలం ఉన్న రైతులు ఉన్నారని అన్నారు. రోడ్డు నిర్మాణం మొదలైతే తమ వ్యవసాయ భూములను కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం తోనే జీవనోపాధిగా బతికే తాము ఉపాధిని కోల్పోతామని ఆందోళన వ్యక్తం చేశారు. తమ వ్యవసాయ పొలాల మీదుగా రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టకుండా ప్లాన్ మార్చేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యను ముఖ్యమంత్రికి వివరించి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రాన్ని అందించిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, బీస కరుణాకర్ రెడ్డి , నరసింహారెడ్డి, బడ్క మల్లయ్య , వెంకట్ రెడ్డి , గుత్తి రంగయ్య, దిద్దెల ముత్యాలు , పోగుల భీమయ్య, శ్రీశైలం, రాజేందర్, గుత్తి జంగయ్య, రైతులు తదితరులు ఉన్నారు.

## మహమ్మద్ ప్రవక్త బోధనలు శాంతి సేవ మార్గం ఆచరణీయం

- మిలాద్ ఉన్ నబీ సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన యువ నాయకులు జుబేర్



**వికారాబాద్ సెప్టెంబర్ 5, (జనంసాక్షి):** మమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని వికారాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మోమిన్ పేట్ మండల యువ నాయకులు జుబేర్ రోగులకు పండ్లు బ్రెడ్ మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వమానవ సమానత్వం శాంతి స్థాపనే లక్ష్యంగా సాగిన మహమ్మద్ ప్రవక్త బోధనల నుండి ప్రజలంతా స్ఫూర్తిని పొందాలని, వారు చూపిన మార్గంలో నడవాలన్నారు,తమ తండ్రి అయిన మోమిన్ పెట్ మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు అజీజ్ నేర్పిన మానవత్వ ధోరణితో పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఉన్నదాంట్లో కొంత ప్రజలకు పంచడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని రాబోవు రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చెప్పాడుతామని అల్లా ప్రజలందరిని చల్లగా చూడాలన్నారు, ఈ కార్యక్రమంలో జుబేర్ మిత్రులు రఫి, అక్రమ్, ఏజాస్, సోయల్, శర్ఫురాజ్, పర్వాజ్, ఫరజ్ పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ



**షాబాద్, సెప్టెంబర్ 05(జనంసాక్షి):** అల్లా ప్రపంచ శాంతి స్థాపన కోసం మొహమ్మద్ ను చివరి ప్రవక్తగా నియమించాడని, వారి జన్మ దినోత్సవమైన మిలాద్ ఉన్ నబీ నీ మండల పరిధిలోని ముస్లిం సోదరులు శుక్రవారం ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహమ్మద్ ప్రవక్త బోధనలైన శాంతి, కరుణ, ధార్మిక చింతన, దాతృత్వం, ఐక్యమత్యం, సర్వ మానవ సమానత్వం ప్రపంచమంతా విల్లివిరియ్యాలని ఆకాంక్షించారు అని అన్నారు. వారి ఆశయాలను, నిర్ణయాలను ప్రతి ఒక్క ముస్లిం సోదరులు ఆచరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి ఇమ్రాన్, డాక్టర్ ఇమ్రాన్, అస్లం ఖాన్, ముఖరం ఖాన్, సోహెల్, రుక్మద్దీన్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకదంతా రూపుడా కరుణించయ్యా



**షాబాద్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** భక్తిశ్రద్ధలతో పూజలందుకుంటున్న ఓ ఏకదంతా రూపుడా మమ్మల్ని కరుణించయ్యా అని హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్, ఏగూరి మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గణేష్ చౌక్ వద్ద ప్రతిష్టించబడిన గణేష్ మండపం దగ్గర భక్తులకు అన్న ప్రసాదాలు ఏగూరి మల్లికార్జున్ తో కలిసి అందించారు . ఈ కార్యక్రమంలో షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి, శీను పంతులు, మాజీ సర్పంచ్ కల్వకోల్ వెంకట యాదవ్, ఏగురి లింగప్ప, పబ్బ ప్రవీణ్, కావలి కృష్ణ, బోడరాజు, కొండా దీపక్, లంబడి మల్లేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్ పేట మండల స్థాయిలో 10 మంది ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక

- వివరాలు వెల్లడించిన ఎంఈఓ హరిలాల్



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 5(జనంసాక్షి):** మండల స్థాయి ఉత్తమ టీచర్లుగా 10 మందిని ఎంపిక చేయడం జరిగిందని హరిలాల్ తెలిపారు.ఉత్తమ టీచ ర్లుగా భవాని (బొంరాస్‌పేట), ఆనంద్ (చౌదర్పల్లి),శంకరయ్య(రేగడిమైలారం),సురేష్ (బొట్లావాణితాండ), అమూల్య (లింగన్‌పల్లి), అలీమోద్దీన్(బురాన్‌పూర్), విజయలక్ష్మి (బురాన్‌పూర్) ,శ్రీదేవి( రేగడిమైలారం),స్రవంతి( బొట్లావాణితాండ) ,రజిత(తుంకీమెట్ల) ఎంపికయ్యారు.సన్మాన త్వరలో వేల్లడిస్తామన్నమ న్నారు.

## బిజెఎంసి హనుమాన్ ఆలయంలో లడ్డూ వేలం రూ.6 లక్షలు



**రాజేంద్రనగర్,సెప్టెంబర్5(జనంసాక్షి):** బండ్ల గూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ రాధనగర్ కాలనీలోని హనుమాన్ ఆలయంలో లడ్డు వేలంలో విజయ్ సేన రెడ్డి రూ.6 లక్షలకు ,శ్రీవాణి పెంటారెడ్డిలు 3, 10,000 లక్షలకు సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కోతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి

**చేవెళ్ల, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి పిలుపునిచ్చారు. ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి మల్గారి సత్తిరెడ్డి అధ్యక్షతనలో సిపిఐ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ సాయుధ పోరాటం అనేది 1946 నుండి 1951 వరకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ ఆలీ ఖాన్ వ్యతిరేకంగా జరిగిన సాయిధ తిరుగుబాటు అని ఈ పోరాటంలో దాదాపు 4500 మంది తెలంగాణ రైతులు, ప్రజలు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఈ పోరాటం ప్రధానంగా హైదరాబాద్ రాష్ట్రంలోని భూస్వామ్య వ్యవస్థకు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిందని తెలిపారు. నిజాం పాలనను అంతం చేసి హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనం కావడానికి ఈ పోరాటం దారితీసిందని, భూస్వాముల దోపిడీని నిలిపి రైతుల హక్కులను కొంతమేరకైనా పరిరక్షించారని, ఈ పోరాట స్ఫూర్తితోనే ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్స



వాలను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17వ తేదీన హైదరాబాదులోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో ముగింపు సభ ఉంటుందని, ఈ సభకు పార్టీ శ్రేణులు గ్రామ కార్యదర్శులు ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభులింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు యండి మక్బుల్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

- మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్



**కేశంపేట్ , సెప్టెంబర్ 5 (జనంసాక్షి) :** ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామంలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న విద్యుత్ మరమ్మత్తు పనులను విద్యుత్ శాఖ అధికారులు , స్థానిక నాయకులతో కలిసి భాస్కర్ గౌడ్ ప్రారంభించారు. గ్రామంలో నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే శంకర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ లక్ష్మయ్య, కాంట్రాక్టర్ ధనుష్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్త శ్రీశైలం, నాయకులు దిద్దెల ముత్యాలు, ఖాజా పాషా, దిద్దెల జంగయ్య, బడక మల్లయ్య , కొత్త శ్రీశైలం, జానకి రాములు, అజిత్ ఖాన్ , ఖాజా బాషా, మునీర్ , ఫెరోజ్, యాదయ్య, పాల్గొన్నారు.

## ఎన్ఎంసి టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు గా గంగిరెడ్డి అది రెడ్డి నియామకం



**నిజాంపేట్ సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ టిపిసిసి లేబర్ సెల్ అధ్యక్షులుగా గంగిరెడ్డి ఆదిరెడ్డి నియామకం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల పలువురు కాంగ్రెస్ నాయకులకు పదవీ బాధ్యతల నియామకం చేపట్టారు పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి , చైర్మన్ రాంబాగ్ ప్రకాశ్ గౌడ్ కి ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగ రావు కి, అలాగే టీపీసీసీ లేబర్ సెల్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు గా గంగిరెడ్డి అది రెడ్డి ని నియమించిన సందర్భంగా ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ఆయన వారికీ ధన్యవాదాలు తెలియజేస్తూ. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదాపూర్వకంగా కలవగా కొలను హనుమంత్ రెడ్డి గంగిరెడ్డి ఆదిరెడ్డిని శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు ఎండి అంజాద్, షకీల్ ఉద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, సోము, విజయ్, హరీష్ పాల్గొన్నారు.

## లక్ష రూపాయలు పలికిన 15 కేజీల లడ్డు



**మల్కాజిగిరి,సెప్టెంబర్5(జనంసాక్షి):** మౌలాలి డివిజన్ లక్ష్మీనగర్ కాలనీ యువత వీర్ సావర్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయినా థపురం లో ఏర్పాటుచేసిన వినాయక నవరా త్రులు గురువారంతో ఘనం గా ముగిశాయి. మహిళలతో మహా హారతి నిర్వహించి తర్వాత లడ్డు వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో పాల్గొన్న కలువల ధీరజ్, మిట్టపల్లి నిఖిల్ గౌడ్ 15 కేజీల లడ్డూను ఒక లక్ష రూపాయలకు దక్కించుకున్నారు. అనంతరం లక్కీ డ్రా ద్వా రా కాలనీ వాసి ఎన్ఆర్ స్వామి జయకుమార్ 15 కేజీల లడ్డూను దక్కించుకున్నారు. అనం తరం మంగళ వాయిద్యాలతో స్వామివారిని ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వీర్ సావర్కర్ యూత్ సభ్యులు వగ్గు కార్తీక్, చిందం అజయ్, అయిల శివ, ప్రణయ్ గౌడ్, వగ్గు సాయి తేజ, హరీష్ రెడ్డి, హర్ష, కిరణ్ గౌడ్, వెంకట్, మిట్టపల్లి రాకేష్ గౌడ్, రాహుల్ గౌడ్, యశ్వంత్ గౌడ్, సాయి చరణ్, అవినాష్, పృథ్వి,శివ, జశ్వంత్, రోహిత్,యోగి, సంతోష్, రాకేష్, సాయినాథ్ మరియు కాలనీ వాసులు వగ్గు మురళి కృష్ణ, వగ్గు చంద్రశేఖర్ రావు, భాగ్య లక్ష్మి, సుమలత, పావని, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన మైనంపల్లి



**మల్కాజిగిరి,సెప్టెంబర్5(జనంసాక్షి):** మల్కాజిగిరి డివిజన్ పరిది లోని ఆనంద్ బాగ్ లో గజానన ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. మండప నిర్వహకులు ఆయనను శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం సఫిల్ గూడా మినీ ట్యాంక్ బండ్ లో అధికారులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ లక్ష్మణ్, ఏఎంహెచ్ వో మంజుల, శానిటేషన్, జలమండలి సిబ్బందితోపాటు గజానన ఫ్రెండ్స్అసోసియేషన్ సభ్యులు రాజ్ కుమార్,సాయి వంశీ, మోహన్ కుమార్, నితిన్, ప్రవీణ్ సింగ్,తేజ, వైభవ్, నాయకులు కన్నా,రాందాస్ సంతోష్ సందీప్ గౌడ్,అమర్,శింబు, తదితరులు పాల్గొన్నారు.

### మైనింగ్ దందాతో ఊటుపల్లి పోతిరెడ్డిపల్లి రహదారిని పట్టించుకోని అధికారులు తాండవాసుల ఆవేదన



**దోమ సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా, దోమ మండలం ఊటుపల్లి తాండా నుండి పోతిరెడ్డిపల్లి తాండాకు వెళ్లే బీటీ రహదారి మైనింగ్ వ్యాపారుల విచ్చలవిడిగా జరుగుతున్న దందా కారణంగా తీవ్రంగా దెబ్బతింటోంది. ప్రభుత్వం ఒకేసారి వేసిన ఈ రహదారి ఇప్పుడు పూర్తిగా భ్రష్టుపడుతూ, వృద్ధులు వికలాంగులు పింఛన్ కోసం వెళ్ళే ఏకైక రూటు తీవ్రమైన సమస్యగా మారింది. పోతిరెడ్డిపల్లి, ఊటుపల్లి తాండాల ప్రజలు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వర్షాకాలంలో మైనింగ్ కొంతవరకు ఆగిపోతే, రహదారి సమస్య తగ్గే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. అయితే రాత్రివేళల్లో కూడా టిప్పర్లు నడుస్తున్నాయని స్థానికులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో గోర్ బంజారా హక్కుల సాధన సమితి సభ్యులు రహదారిని పరిశీలించి మాట్లాడుతూ ."సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకో వాలి, లేని పక్షంలో ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తాం. దీని వెనుక రాజకీయ అండ ఉందన్న ఆరోపణలు ఉన్నా యి. రుజువైతే రాబోయే స్థానిక ఎన్నికల్లో తాండా పొలిమేర కూడా తాకనివ్వము అని హెచ్చరించారు.

## హరితవనం కాలనీ గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



**నిజాంపేట్ సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి పరిధిలోని హరితవనం కాలనీలో శుక్రవారం గణేష్ నవరాత్రి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పార్వతి పరిణయం బుర్రకథ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ,మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ ర్రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, మాజీ గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, పాల్గొన్నారు.

## కుషాయిగూడ ఇండస్ట్రీలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

- 5 వేల మందికి అన్నదానం



**కాప్రా సెప్టెంబర్ (జనంసాక్షి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కుషాయిగూడ పారిశ్రామిక వేత్తల అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అన్నదాత ప్రముఖ పారిశ్రామిక వేత్త, బొండాడ రాఘవేంద్ర రావు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐదువేలకు పైగా భక్తులుకు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు కాకుమాను కిషోర్, వెంకట రమణ, కింగ్స్ బాబు, ఎం. ఎస్.ఎన్. రాజు, మధు, హైటెక్ బాబు, కే. డి. ఎస్ నరేందర్, యూఎస్ఎన్ మూర్తి, సుధాకర్, శివ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ కొత్త రామ రావు, నాయకులు కాసం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**కొడంగల్ ,సెప్టెంబర్ 05(జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ వేడుకలను మైనార్టీ నాయకులు ఎస్.ఎం.గౌసన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం జామే మజ్జిద్ లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనం తరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా ముస్లిం స్మశాన వాటికలో ముస్లిం సోదరులు మొక్కలు నాటారు. సాయంత్రం వేళలో పట్టణంలోని మక్కా, జామే మస్జిద్లలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో ఘనంగా వినాయకుడి నిమజ్జనం

**– కన్నుల పండువగా శోభయాత్ర**



**చేవెళ్ల, సెప్టెంబరు 05 (జనంసాక్షి):** వినాయకుడి చవితి సందర్భంగా నెల కొల్పిన వినాయకుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి శుక్రవారం వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. మండలంలోని వినాయకుడి విగ్రహలను కొందరు గ్రామాల్లోనే నిమజ్జనం చాలా మంది చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీవెంటేశ్వర స్వామి వారి పుష్కరిణీలో నిమజ్జనం చేశారు. భక్తు లు వినాయకుడి మహప్రసాదం కోసం పోటిపడ్డారు. చేవెళ్ల మున్సిపాల్ కేంద్రంలోని రజకనగర్ కాలనీ వినాయకుడి లడ్డూను రూ.3 లక్షల 50 వేలకు మిత్రసేనా సభ్యులు కైవసం చేసుకున్నారు. మల్లిఖార్జున కాలనీ లడ్డూ రూ.2 లక్షల 65వేలకు శేఖర్ యాదవ్ గ్రూప్ సభ్యులు దక్కించుకున్నారు. హౌసింగ్ బోర్డు కాలనీ లడ్డూ రూ.3 లక్షలకు సాయి తీసుకున్నారు. అలాగే అంబేద్కర్ కాలనీ వినాయకుడి లడ్డూ రూ.1 లక్ష 50 వేలకు రామకృష్ణ, మరో లడ్డూ దుర్గప్రసాద్ రూ.1 లక్ష రూపాయలకు దక్కించుకున్నారు. భగ త్సాంగ్ లడ్డూ రూ.1 లక్షల 12 వేలకు బి.నర్సింలు కైవసం చేసుకున్నారు. అలాగే మండలంలోని గుం డాల గ్రామంలోని వినాయకుడి లడ్డూను జయశ్రీ రవీందర్ రెడ్డి, దంపతులు రూ .2 లక్షల 5వేలకు దక్కించుకున్నారు. కోటాలగూడ గ్రామంలోని వినాయకుడి లడ్డూ రూ.2 లక్షల 11వేలకు ఎర్ర మహేందర్ యాదవ్ దక్కించుకున్నారు.

## స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కమలా నగర్ సంక్షేమ సంఘం భవనం వద్ద స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పారిశుద్ధ్య కార్మికులకు చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ వాసులకు, బస్తీ వాసులకు ఇబ్బంది లేకుండా చెత్త సేకరణ రిక్షాలు పనిచేయాలని, చెత్త ఊడ్చి అక్కడే కుప్పలు పెట్టడం వల్ల గాలికి, వర్షానికి ఎప్పటిలాగా తయారవుతుందని, చెత్త సేకరణ రిక్షాలు ప్రతి రోజు చెత్త సేకరణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు. ముఖ్యంగా ప్రజలు చెత్తను ఇష్టానుసారంగా పారబోయకుండా స్వచ్ఛ ఆటో రాగానే అందులోనే చెత్త వేసి తమ ఇళ్ళ లాగే తమ చుట్టుపక్కల పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య కార్మికులు విధుల నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తమకు సమాచారం అందించాలని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో శానిటేషన్ జవాన్లు రామచందర్, రాజు, శానిటేషన్ సూపర్వైజర్లు నాగేష్ యాదవ్, శ్రవణ్, రాజ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు సంఘీ అశోక్, కమలా నగర్ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు, పాల్గొన్నారు.

# పేదల కళ్ళల్లో ఆనందం నింపుతున్న ఇందిరమ్మ ఇళ్లు

**జిల్లేడు చౌదరి గూడ సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** జిల్లేడు చౌదరి గూడెం మండలంలోని ధర్మతాండా గ్రామ పంచాయతీ లబ్దిదారులు రామవత్ సోనిబాయి ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో స్లాబ్ నిర్మాణ పూజనిర్వహించినరూ ఇందులో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చందు నాయక్ పాల్గొన్నారు. సోని బాయి మాట్లాడుతూ.... ఈ ప్రజా ప్రభుత్వం లో మా గ్రామ పాంచయత్ కి 15ఇళు మంజూరు చేసినందుకు,(తాండకు4)ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే శంకర్, మండల అధ్యక్షులు రాజు కి హృదయ పూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు చందు నాయక్ మాట్లాడుతూ... ఈ ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్లు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు. గత పది సంవత్సరాలుగా పేదలు ఆశలతో ఎదురు చూసిన ఫలితం లేదు. కానీ మన ప్రజా ప్రభుత్వంలో మొదటి విడతలో చాలా వరకి మంజురైనవి. మంజూరైన అన్ని ఇళ్లు కూడా స్లాబ్ లెవల్ పనులు సాగుతున్నవి.ప్రజాప్రభుత్వం అంటేనే బడుగు, బలహీన వర్గాలకు వరాలనిచ్చే ప్రభుత్వం. ఇలాంటి మంచి పథకాలు తెచ్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తనయుడు మంగ్య నాయక్,శంకర్,రాములు,రమేష్,కిసాన్, లక్ష్మన్, హన్మంతు,భాస్కర్ మరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.55



# సన్మార్గంలో నడిచే ప్రతివారికి ఉపాధ్యాయుడే ఆదర్శ గురువు

**–ఉపాధ్యాయ దినోత్సవంలో ఎస్కి డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు**



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** ఒక విద్యార్థి, ఒక పుస్తకం, ఒక పెన్ను, ఒక ఉపాధ్యా యుడు ప్రపంచాన్ని మార్చగలరనేది సామెత, ప్ర పంచంలోని కోట్లాది మంది ఉద్యోగులు, వ్యాపార వేత్తలు, శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు, డాక్టర్లు, లాయర్లతో పాటుగా అపారమైన మేధస్సుతో విశ్వాంతరాలను శోధిస్తూ రేపటితరానికి మార్గాలను అన్వేషిస్తున్న మార్గదర్శులు అందరూ కూడా ఒక ఉపాధ్యాయు డి బోధనల వల్లనే సాధ్యమయిందన్న విషయాన్ని మరువరాదని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండి యా డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు అన్నారు. చదువు విజ్ఞానాన్ని ఇస్తుందని, వినయాన్ని, వివేకా న్ని అందించి విధేయతను నేర్పిస్తుందన్నారు. సం ఘంలో మనిషి ఆత్మ విశ్వాసంతో బతికే విధానాన్ని అలవాటు చేస్తుందన్నారు. ఇన్ని రకాల సన్మార్గాల ను బోధించిన ఉపాధ్యాయుడుడిని ఎల్లకాలం గు ర్తుంచుకుంటేనే ఆ ఉపాధ్యాయుడికి మనం ఇచ్చి న నిజమైన గౌరవమన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి సందర్భంగా ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ 1962 లో మొదలైన ఉపా ధ్యాయ దినోత్సవాలు దేశంలోని ప్రతి పాఠశాలలో కోట్లాది మంది విద్యార్థులు మధ్య నిర్వహించుకో వడమే కాదని, రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం లాంటి వారిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎస్కి గురించి మాట్లాడుతూ దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించే దిశగా ఇన్ సర్వీస్ అభ్యర్థులకు మారుతున్న విజ్ఞానానికి అనుగుణం గా పవర్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్మెంట్, క్వాలిటీ అండ్ ప్రొడక్టివిటీ, క్లయిమేట్ చేంజ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తదితర పన్నెండు విభాగాల్లో గత నలభై ఏళ్లుగా లక్షలాది మందికి మేధావులైన ఫ్యాకల్టీ లతో శిక్షణ ఇస్తున్నామని, సుశిక్షకులైన ఉపాధ్యాయ బృందంతో ఎస్కి లో ఇస్తున్న శిక్షణ కూడా దేశ సేవలో భాగమని అన్నారు. కార్యక్రమ ప్రారంభంలో కాలేజ్ డిప్యూటీ చీఫ్ డాక్టర్ పి.రాజారావు మాట్లాడుతూ 2025 ఉపాధ్యాయ దినోత్సవం మెసేజ్ ఎంపవరింగ్ ఎడ్యుకేటర్స్ ఫర్ ఎ ప్రోగ్రెసివ్ ఫ్యూచ ర్ అంటే 'ప్రగతిశీల భవిష్యత్తు కోసం ఉపాధ్యా యులను శక్తివంతం చేయడంపై కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు కృషి చేస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు అమరనాథ్, రామ కిశోర్, సాయి కిశోర్, డాక్టర్ విద్యాసాగర్, వెంకటరెడ్డిలు ఉపాధ్యాయు లతో తాము నేర్చుకున్న మంచిని చెప్పారు. ఉబ్బ విద్యాసాగర్ మాట్లాడుతూ చంద్రుడిపై కాలుమో పిన ముగ్గురిలో మైఖేల్ కాలిన్స్ తన 93వ ఏట స్పేస్ గురించిన పాఠాలు బోధిస్తుండటం తాను ఫ్లోరిడా సందర్శనలో చూశానన్నారు. ఈ సంద ర్భంగా సీనియర్ ఇంజనీర్ కొండలరావు, రాజశేఖర రెడ్డి, జె.ఎన్.టి.యూ ప్రొఫెసర్ గిరిధర్ లకు డైరెక్టర్ శాలువాలతో సత్కరించారు. సమావేశంలో అన్ని విభాగాల హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్స్, ఫ్యాకల్టీ లు, కాలేజీ సిబ్బంది స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయే ట్ విద్యార్థులు పాల్గొన్నారు.

## 2.1 లక్షలు పలికిన గల్లీకా గణేష్ ఉత్సవ కమిటీ గణేషుని వేలంపాట లడ్డు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం నేతాజీ నగర్ పరిధి గల్లీకా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలోని గణనాథుడి లడ్డు వేలంపాటలో భారీగా ధరను పలికింది. గతేడాది నుండి ప్రారంభమైన నేతాజీ నగర్ గల్లీకా గణేష్ ఉత్సవ కమిటీ గణేష్ మండపం లోని మొదటి ఏడాది లడ్డూని దయాకర్ సాగర్ లక్ష 8 వేలకు కైవసం చేసుకోగా ఈ ఏడాది లడ్డుకు భారీగా పోటీ పెరిగి ఏకంగా 2 లక్షల 10 వేల రూపాయలు పలకడం విశేషం. ఈ క్రమంలో సదరు వేలంపాట లడ్డూను గురువారం రాత్రి జరిగిన వేలంపాటలో గుంటి సాగర్ దక్కించుకోవడం జరిగింది.

## లడ్డును కైవాసం చేసుకున్న మాజీ సర్పంచ్ రవళి గోపికృష్ణారెడ్డి

**మొయినాబాద్ సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** గణనాధుని లడ్డు వేలం పాటలో 86,000 పాట పలికింది. మొయినాబాద్ మండల పరిధిలోని అండాపూర్ గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ టెంపుల్ లో ఏర్పాటు చేసిన గణేశుని లడ్డు నిమజ్జనం సందర్భంగా వేలపాట నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రవళి గోపికృష్ణారెడ్డి సొంతం చేసుకున్నాడు. అండాపూర్ గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చిన్నల్లు, పెద్దలు, మహిళలు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కలిసి అందరూ ఘనంగా నిర్వహించారు. దీంతో గ్రామంలో గణేష్ నిమజ్జన ఉత్సవ ర్యాలీ వైభవంగా సాగింది.

## మైనార్టీ కాలనీలో నీటి సమస్యను పరిష్కరించిన

**– చేవెళ్ల సొసైటీ ఛైర్మన్, మాజీ సర్పంచ్**



**చేవెళ్ల, సెప్టెంబరు 5 (జనంసాక్షి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో మైనార్టీ కాలనీలోచేవెళ్ల పీఏసీఎస్ ఛైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగి రెడ్డి, మంచినీటి సమస్య పరిష్కరించారు. మైనార్టీ కాలనీలో గత కొద్ది రోజులుగా నీటి సమస్య నెలకొందని స్థానికులు వారి దృష్టికి తీసుకురాగా వారు సొంత నిధులతో కొత్తగా బోరు వేయించి మోటారు భిగించారు. ఈ మేరకు శుక్రవారం మిలాద్-ఉన్-నబి పర్వదినం సందర్భంగా మోటార్ ఆన్ చేసి నీటి సరఫరా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఛైర్మన్ దేవర సమతవెంకట్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి మాట్లాడుతూ...ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం బోర్ వేయించి మోటార్ ఆన్ చేసి నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యలు సత్వరపరిష్కరమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పచ్ సయ్యద్ జాఫర్, మైనార్జి నాయకులు సైయ్యద్ ఇక్రమొద్దీన్, ఫరూక్, ఉమార్, అబ్దుల్, షారీఫ్, ఆస్టమ్, అవాయస్, ఇమ్రాన్, ఆజీమ్పటేల్, జాఫర్, మజర్, జమీల్, పాల్గొన్నారు. మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన వెంకట్ రెడ్డి, ఆగి రెడ్డిలను, మైనార్టీ నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.60

# నా ఆయుష్షు పోసుకొని చల్లంగ ఉండు తల్లి

- మిమ్ములను చూస్తే మీ నాన్నని చూసినట్టే ఉంది
- మాగంటి అక్షర, దిశిరలను ఆప్యాయంగా పలకరించిన అవ్వ



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి) :** నా ఆయుషు కూడా పోసుకొని చల్లగా ఉండండి.. మిమ్ములను చూస్తే మీ నాన్నని చూసినట్టే ఉంది.. అంటూ మాగంటి అక్షర, దిశిరలను అవ్వ దగ్గరికి తీసుకొని ఆప్యాయంగా పలకరించింది. ఈ అరుదైన సన్నివేశం జూబ్లీహిల్స్ రహమత్ నగర్ లో నవరాత్రుల పూజలు అందుకుంటున్న విఘ్న నాయకునికీ నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా పాల్గొనడానికి వచ్చిన మాగంటి కను దివ్వెలు అక్షర, దిశిరలను అవ్వ ఆప్యాయంగా పలకరించారు. ఆ తీరు పలువురిని ఆకర్షించింది. గోపన్నతో ఉన్న బంధాన్ని అవ్వ గుర్తు చేసుకుని ఆనందించింది.





మిమ్మల్ని చూస్తూ ఉంటే మీ తండ్రిని చూసినట్టుగానే ఉంది అంటూ చెక్కిలి నిమురుతూ చల్లని ఆశీస్సులు అందించింది.

**నేను మీ బిడ్డనూ.. ఆశీర్వదించండి**

అమ్మ నేను మీ బిడ్డను గుర్తుపట్టారా.. ఎలా ఉన్నారు అంటూ రహమత్ నగర్ లో మాగంటి చిరు దివ్వెలు అక్షర, దిశిరలు చిరు వ్యాపారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రహమత్ నగర్ లో కొలువుతీరిన విఘ్నేశ్వరులను దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దగ్గరలో ఉన్న మార్కెట్ లోని చిరు వ్యాపారస్తులను కలసి ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలు ఒక వైపు తెలుసుకుంటూ మార్కెట్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిరు వ్యాపారస్తుల కష్టాలను తొలగించడానికి అన్నివిధాలుగా తమవంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు.






# 13 అడుగుల గణనాథుడు.. ఘనంగా పది రోజులు పూజలు



**బాగ్ లింగంపల్లి,సెప్టెంబర్ 5 (జనంసాక్షి) :** బాగ్ లింగంపల్లి, పర్కత్‌పురాలో 13 అడుగుల గణనాథుడు ఘనంగా పది రోజులు పూజలు అందుకుని గణేష్ నవరాత్రుల ఉత్సవాలు కన్నుల పండుగ గా నిర్వహిస్తున్నారు.నవరాత్రుల ఉత్సవాల లో భాగంగా ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గుర్రాల మనోజ్, అన్వర్ ఆధ్వర్యంలో గణేశుని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా లడ్డు గుర్రాల మనోజ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేయడం పుణ్య కార్యమని,ప్రశాంత వాతావరణం లో వినాయక నిమజ్జనం జరుపుకోవాలని సభ్యుల ను కోరారు.చిన్ననాటి నుండే ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికను అలవర్చుకోవాలని,గణేష్ ని దయవల్ల గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన గణేశున్ని కోరినట్టు తెలిపారు.అనంతరం దాదాపు 300 మంది భక్తుల కు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా భక్తులు గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరై గణేషుని ప్రసాధాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుర్రాల మనోజ్, అన్వర్ ,గణేష్ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.



## ముస్లింలకు ఎంతో పవిత్రమైనది
# ఈద్ ఎ మిలాద్ ఉన్ నబి
### పండుగలో పాల్గొన్న మాగంటి దిశిర

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి) :** ఇస్లాం మతస్థాపకుడైన మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకునే ఈద్ ఎ మిలాద్ ఉన్న నబీ పండుగ ముస్లింలకు ఎంతో పవిత్రమైందని మాగంటి దిశిర అన్నారు. శుక్రవారం ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీ పండగ ప్రత్యేక కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు పూల బొకే, శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ... పేదలకు విరాళాలు ఇవ్వడం, దానం చేయడం ఈ పండుగలో ముఖ్య భాగమన్నారు. అజ్ఞానంతో అరకొర జ్ఞానంతో ఊగిసలాడుతున్న నేటి ఆధునిక తరానికి జ్ఞాన కాంతులతో సన్మార్గం చూపిన యోధుడు ఈ లోకం వీడి దాదాపు 1450 ఏళ్లకు పైగా అవుతున్న ఆ మహనీయుని బోధనలు ఇప్పటికీ మన వద్ద సురక్షితంగా ఉన్నాయన్నారు. అంతగొప్ప చరిత్ర ఆ మహనీయుని బోధనలకు ఉంద న్నారు. ఆ మహనీయుడు చెప్పినవి నేటి తరం ఆచరించగలిగితే ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు.



# స్కై సన్మానం.. అంగన్వాడీల భావోద్వేగం

- మమ్మల్నీ టీచర్లుగా గుర్తించడం ఆనందంగా ఉంది
- మా జీవితాలలో ఇదొక మధుర స్మృతిగా మిగిలిపోతుంది
- స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి) :** ఉపాధ్యాయుల దినోత్సవ పురస్కారాల సందర్భంగా స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి, సన్మానం చేసి సర్టిఫికెట్స్, మెమొంటోస్ అందించారు. తల్లి తర్వాత తల్లిలా చిన్నారుల ఆలనా, పాలన చేసే సేవలు చాల అద్భుతం. అనేక కష్టాలను ఓర్చుకొని, అన్నిటికి ఓర్పుగా సేవలు అందిస్తున్న మమ్మల్ని ఎవ్వరు గుర్తించకున్నా.. స్కై ఫౌండేషన్ సంస్థవాళ్ళు ఉపాధ్యాయులమే అని గుర్తించడం మా జీవితంలో పొందలేని సంతోషాన్ని కలిగించిందని ఈ సందర్భంగా వారు భావోద్వేగానికి లోనయ్యారు. స్కై ఫౌండేషన్ ద్వారా సన్మానం చేయించుకోవడం, అవార్డు పొందడం మా జీవితాలలో ఒక మధుర స్మృతిగా నిలిచిపోయిందని అంగన్వాడీ ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటులు గౌతమ్ రాజు ముఖ్య అతిధిగా పాల్గొనగా.. ఫౌండేషన్ ప్రెసిడెంట్



డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు అఖిల్, సాయి పాల్గొన్నారు.









# ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలి




**తాండూరు, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ-ప్రైమరీ పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలని, విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు అప్పగించాలని డిమాండ్ చేశారు. విద్యా వాలంటీర్లకు చెల్లించే వేతనాన్ని అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు అదనంగా ఇవ్వాలని, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లను నడపడానికి అనుమతించకూడదని కోరారు. అంగన్వాడీలకు సంబంధం లేని బీఎల్ఓ వంటి అదనపు పనులను రద్దు చేయాలని, ఖాళీ పోస్టులను తక్షణం భర్తీ చేయాలని ఆందోళనకారులు పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు వికారాబాద్ డీఈవో కార్యాలయంలో పీఎం శ్రీ విద్య, పోటీ సెంటర్ల కోసం సెప్టెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వ హిస్తున్న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఇంగ్లీష్ మీడియం విద్యకు తాము వ్యతిరేకం కాదని, అయితే రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యం సరైనది కాదని వారు విమర్శించారు. ఈ నిర్ణయం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి బదులు, ఆరు సంవత్సరాల లోపు పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్న ఐసీడీ ఎస్ వ్యవస్థను బలహీనపరిచేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు విద్య కంటే పౌష్టికాహారం అత్యంత ముఖ్యమని, 70 శాతం శారీరక, 90 శాతం మానసిక అభివృద్ధి ఈ వయసులోనే జరుగుతుందని పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం ఐసీడీఎస్ స్థాపించబడిన లక్ష్యం పిల్లల జీర్ణశక్తిని దృష్టిలో ఉంచుకొని పౌష్టికాహారం అందించడమేనని, దీనిని నిర్లక్ష్యం చేస్తే పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల దెబ్బతింటుందని హెచ్చరించారు. ఇంగ్లీష్ మీడియం విద్య అవసరమైనప్పటికీ, ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేయడం సరైన పరిష్కారం కాదని, ఒక శాఖను బలోపేతం చేయడానికి మరొక శాఖను నాశనం చేయడం సమంజసం కాదని వాదించారు.

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలంటే ప్రైవేట్ విద్యను నియంత్రించాలని, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లకు అనుమతి ఇవ్వకూడదని సూచించారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు శారీరక, మానసిక ఎదుగుదల పర్యవేక్షణతో పాటు ప్రీ-ప్రైమరీ విద్యను అందించేందుకు అవసరమైన అనుభవం, విద్యార్హతలు కలిగి ఉన్నారని తెలిపారు. అయితే, బీఎల్ఓ వంటి అదనపు పనులు ఈ విద్యకు అడ్డంకిగా ఉన్నాయని, వీటిని రద్దు చేయాలని కోరారు. విద్య, ఐసీడీఎస్ శాఖలకు నిధులు పెంచి, మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యపై సమాన విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేసి, 50 ఏళ్ల అనుభవం ఉన్న ఐసీడీఎస్ సంస్థను కాపాడాలని, అంగన్వాడీ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ఐసీడీఎస్‌ను పక్కనపెట్టి ఇతర సంస్థల ద్వారా టీచర్లను నియమించడాన్ని వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, ఐసీడీఎస్ తాండూరు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు బాలమణి, భేబి, జయంతి, రామంజమ్మ, భాగ్యలక్ష్మి, మాణిమల, విజయలక్ష్మి, సంధ్య, లలిత, వసంత తదితర అంగన్వాడీ టీచర్లు, ఆయలు పాల్గొన్నారు.

# అంకిత భావంతో పనిచేసి ఉన్నతస్థాయికి చేరాలి

గురువులు జీవితాన్ని ఇస్తారని తెలిపారు. అలాంటి గొప్పనైన ఉపాధ్యాయుల వృత్తిలో ఉంటూ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఉపాధ్యాయులను ప్రభుత్వం గుర్తించి సన్మానించడం హర్షనీయమని చెప్పారు. అంకితభావంతో పనిచేసి ఉద్యోగ జీవితంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా స్థాయి అవార్డు పొందిన ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మీ సంతోష్ కుమార్‌లను మాట్లాడుతూ.. తమకు జిల్లా స్థాయి అవార్డు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. అవార్డు రావడంతో తమపై మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో మరింత పనిచేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తామన్నారు. నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులకు అవార్డు రావడం పట్ల పలు ఉపాధ్యాయ సంఘాలతో పాటుగా గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువజన సంఘాల నాయకులు, రాజకీయ ప్రముఖులు, విద్యావేత్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లను నాణ్యతతో నిర్మించుకోవాలి



**మొయినాబాద్ జనం సాక్షి :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ భీం భరత్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎత్మార్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకుంటున్న వారిని నాయకులతో కలిసి సందర్శించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల స్లాబ్ లెవల్ పనుల పూజలను నిర్వహించి మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారు నాణ్యతతో నిర్మించుకోని ఆనందంగా ఉండాలని అన్నారు. పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ ఇండ్లను అర్హులైన వారందరు నాణ్యతతో నిర్మించుకున్నప్పుడే అవి కొన్ని సంవత్సరాల వరకు నాణ్యతతో ఉంటాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త జైపాల్ రెడ్డి, నిరంజన్ గౌడ్, మర్రి రవీందర్ రెడ్డి, మానయ్య, కేబుల్ రాజు, కిరణ్ కుమార్,తోల్కట్ట సత్యనారాయణ, బిక్షపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేలం పాటలో రూ.1 లక్షా రూపాయలు పలికిన లంబోదరుడి లడ్డు

## కైవసం చేసుకున్న శ్రీ సాయిరాం నగర్ కాలనీ వాసులు

### నల్లబోలు సుజాత - మహిపాల్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, (జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సాయిరాం నగర్ కాలనీలో ప్రతిష్టించిన గణేష్ నిమజ్జనం శుక్రవారం భక్తులు అంగ రంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. 9 రోజుల పాటు నవరాత్రులు నిత్య పూజలు అందుకున్న వినాయకునికి పెద్ద ఎత్తున వీడ్కోల్ పలికారు. కాలనీ వాసులు కలిసి ఊరేగింపుగా తీసుకువెళ్తూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా వినాయకుడి లడ్డూ వేలం పాట నిర్వహిం చారు. ఈ లడ్డు వేలం పాటలో నల్లబోలు సుజాత - మహిపాల్ రెడ్డి దంపతులు రూ.1 లక్షా రూపాలకు లంబోదరుడి లడ్డును దక్కించుకున్నారు. ఇంటింటా ప్రత్యేక పూజలు అందుకున్న బొజ్జవినా యకుడికి భక్తులు శ్రీ సాయిరాం నగర్ కాలనీ వాసులు నిమజ్జనం నిర్వహించారు. అనంతరం వినాయకుడిని అంగరంగ వైభవంగా ఆట, పాటలతో శోభయాత్ర నిర్వహించి నిమజ్జ నం చేశారు. ఈ నిమజ్జన ఉత్సవాల్లో శ్రీ సాయి రాం నగర్‌కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి వేళాయే



హైదరాబాద్‌లో నేడు మహా గణనాథుడి నిమజ్జనం ఘనంగా జరగనుంది. దేశంలోనే ప్రతిష్టాత్మకంగా సాగే ఈ శోభాయాత్రను వీక్షించేందుకు వేలాది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో, గ్రేటర్ హైదరాబాద్ అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసింది. ఖైరతాబాద్ మహాగణపతి ఉదయం 6:30 గంటలకు బయలుదేరి, మధ్యాహ్నం 1:30 గంటల్లోపు నిమజ్జనం పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. హుస్సేన్‌సాగర్ చుట్టూ 11 పెద్ద క్రేన్లు, 40 చిన్న క్రేన్లు, గ్రేటర్ పరిధిలో 134 స్థిర క్రేన్లు, 259 మొబైల్ క్రేన్లతో కృత్రిమ కొలనులు ఏర్పాటు చేశారు. నిమజ్జన ఘట్టంలో ట్రై కమిషనరేట్ పరిధిలో 30,000 మంది పోలీసులు, 15,000 మంది బల్దియా సిబ్బంది, ట్రాఫిక్ బందోబస్తు కోసం 3,200 మంది సిబ్బంది పాల్గొంటారు. శోభాయాత్ర సజావుగా సాగేందుకు రూ.30 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు తెలిపారు. శోభాయాత్ర మార్గాల్లో 56,187 తాత్కాలిక లైట్లు, 303 కిలోమీటర్ల రహదారుల మరమ్మతులు పూర్తి చేశారు. హుస్సేన్‌సాగర్, సరూర్‌నగర్, 33 చెరువుల వద్ద 200 గజ ఈతగాళ్లు, 9 బోట్లు, 400 డీఆర్ఎఫ్ సభ్యులు, 72 బేబీ పాండ్స్‌తో నిమజ్జనం జరుగుతుంది. భక్తుల సౌకర్యార్థం మొబైల్, స్టాటిక్ టాయిలెట్లు ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా 125 జేసీబీలు, 102 మినీ టిప్పర్లతో 10,500 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలించారు. శుక్రవారం హుస్సేన్‌సాగర్ వద్ద ఏర్పాట్లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో కలిసి మంత్రి పరిశీలించారు. గ్రేటర్ పరిధిలో 1.50 లక్షల విగ్రహాలు విజయవంతంగా నిమజ్జనం అయినట్లు మంత్రి తెలిపారు. ఖైరతాబాద్, బాలాపూర్ శోభాయాత్రల కోసం రోడ్ల మరమ్మతులు పూర్తి చేశామని, ట్రాఫిక్ సమస్యలు రాకుండా ప్రత్యేక దృష్టి పెట్టామని వెల్లడించారు. శుక్రవారం ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ మాట్లాడుతూ, నిమజ్జనానికి 10,000కు పైగా టస్కర్ వాహనాలు, సుమారు 10 లక్షల మంది భక్తులు పాల్గొంటారని తెలిపారు. 3,200 మంది ట్రాఫిక్ సిబ్బంది రెండు షిఫ్టుల్లో బందోబస్తు డ్యూటీ చేస్తారని చెప్పారు. సెప్టెంబర్ 6 ఉదయం 6:00 గంటల నుంచి 7 సాయంత్రం 10:00 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయి. హుస్సేన్‌సాగర్ చుట్టూ విగ్రహాలు లేని వాహనాలకు అనుమతి లేదు. 2 డ్రోన్లు, 40 హైరెజ్డ్ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షణ జరుగుతుంది. బాలాపూర్ నుంచి చార్మినార్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్‌బండ్ మీదుగా నెక్లస్ రోడ్‌కు, సికింద్రాబాద్ నుంచి ప్యాట్నీ, ప్యారడైజ్, రాణిగంజ్, కర్మలామైదాన్ మీదుగా ట్యాంక్‌బండ్‌కు, టోలిచౌకి, మెహదీపట్నం నుంచి ఖైరతాబాద్ మీదుగా నెక్లస్ రోడ్‌కు విగ్రహాలు చేరుకుంటాయి. ప్రధాన నిమజ్జన రూట్లలో సాధారణ వాహనాల రాకపోకలు నిలిపివేస్తారు. సౌత్‌ఈస్ట్ జోన్ కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్‌గూడ ప్రాంతాల వాహనాలకు మళ్లింపులు ఉంటాయి. హుస్సేన్‌సాగర్ చుట్టూ ఒక బహుబలి క్రేన్, 10 పెద్ద క్రేన్లు, 20 చిన్న క్రేన్లు, 9 బోట్లు, 500 డీఆర్ఎఫ్ సభ్యులు, 13 కంట్రోల్ రూంలు, 15,000 శానిటేషన్ సిబ్బంది, 250 సీసీ కెమెరాలు, 6 డ్రోన్లతో పర్యవేక్షణ జరుగుతుంది. మెట్రో రైలు సేవలు ఉదయం 6:00 గంటల నుంచి అర్ధరాత్రి 1:00 గంట వరకు అందుబాటులో ఉంటాయి. ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనోత్సవానికి కాచిగూడ, రాంనగర్, కొత్తాపేట, మిథానీ, బోడుప్పల్, మేడిపల్లి, మల్కాజిగిరి నుంచి ఆర్టీసీ బస్సులు ట్యాంక్‌బండ్‌కు అందుబాటులో ఉంటాయి. కోఠి, రేతిఫైల్‌లో కమ్యునికేషన్ విభాగాలు ఏర్పాటు చేశారు. పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గోషామహల్‌లో మహిళ అశ్వికదళం ప్రారంభ సందర్భంలో మాట్లాడుతూ, నిమజ్జనం కట్టుదిట్టంగా జరిగేలా 250 అదనపు సీసీ కెమెరాలు, 6 డ్రోన్లతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షణ జరుగుతుందని, డీజేలకు అనుమతి లేదని, సెప్టెంబర్ 6 ఉదయం 6:00 గంటల నుంచి 7 సాయంత్రం 6:00 గంటల వరకు మద్యం, కల్లు విక్రయాలు నిషేధించినట్లు తెలిపారు. నవరాత్రులు విశేష పూజలందుకున్న గణపయ్యలు గంగమ్మ ఒడిలో చేరుతున్నారు. భక్తులు తండోపతండాలుగా సాగర తీరానికి చేరుకుంటున్నారు. ట్యాంక్‌బండ్ పరిసరాలు భక్తుల కోలాహలంతో నిండిపోయాయి. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. శనివారం ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనంతో భక్తుల తాకిడి అధికంగా ఉండనుంది.

# జర్నలిస్టుల హక్కుల సాధనకై ఐక్య పోరాటాలే శరణ్యం

- సంఘటితంగా ఉందాం-హక్కులు సాధించుకుందాం..
- టిడబ్ల్యూజేఎఫ్ ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్



**తలకొండపల్లి సెప్టెంబర్ 05(జనంసాక్షి):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకై సంఘటితంగా ప్రభుత్వంపై పోరాటం చేసినప్పుడే హక్కులను సాధించుకోవచ్చని టిడబ్ల్యూజేఎఫ్ ఆమనగల్ బ్లాక్ స్థాయి అధ్యక్షులు దరువుల శంకర్ అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్ పట్టణంలో బ్లాక్ స్థాయి అధ్యక్షులు దరువుల శంకర్ అధ్యక్షతన బ్లాక్ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా మహాసభ ఆహ్వాన కమిటీ చైర్మన్ సిల్వెర్ సురేష్,రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యుజే ప్రధాన కార్యదర్శి సైదులు,జిల్లా మహాసభ సహా కార్యదర్శి గణేష్ ముఖ్య అతిథులుగా హాజరైన.ఈ సందర్భంగా బ్లాక్ అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ..పత్రికల యాజమాన్యాలు పాలక ప్రభుత్వాల ఉదాసీనత వల్ల మండల స్థాయిలో పనిచేసిన పాత్రికేయుల జీవితాలు దుర్భరంగా మారాయని ఆయన అన్నారు.సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు ఐక్య పోరాటాలే శరణ్యమని అందుకు జర్నలిస్టులం దరూ ఐకమత్యంతో మెలగాలని ఆయన సూచించారు.అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు సైదులు,సురేష్,గణేష్ మాట్లాడు తూ.. మండల స్థాయిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, అక్రిడేషన్ కార్డు,హెల్త్ కార్డులు,ఇండ్ల స్థలాలు వంటి సమస్యలపై ప్రభుత్వంతో పోరాడి సాధించుకునేందుకు మనమందరం ఐక్యమత్యం తో కృషి చేయాలని పేర్కొన్నారు.డబ్ల్యూజేఎఫ్ సంఘం ద్వారా మన పాత్రికేయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి రంగారెడ్డి జిల్లా స్థాయిలో ఈ నెల 26,న కందుకూరు మండల కేంద్రంలోని శు భం గార్డెన్,లో జిల్లా స్థాయి మహాసభ నిర్వహిస్తున్నందున అన్ని మండలాల లోని జర్నలిస్టులు పాల్గొని తమ సమస్యలను మహాసభ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళేందుకు కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు యూనూస్,కోట్ల వెంకటేష్,బ్లాక్ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆర్ నరసింహ,ఉపాధ్యక్షులు ఏ.చంద్రశేఖర్, చప్పిడి తిరుపతి, వల్లభ దాసు తిరుపతయ్య గౌడ్, ఆఫీజ్, కోశాధికారి చాట్ల యాదగిరితో పాటు జర్నలిస్టులు కాడిగ చంద్రకుమార్, తూర్పు శ్రీను, కట్ట జంగయ్య, యాదగిరి, శేఖర్, రాజు, గిరి గౌడ్, మహేష్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల తర్వాత ముఖ్యమైన స్థానం ఉపాధ్యాయులదే

**చేవెళ్ల ఎసిపి కిషన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మాలతికృష్ణా రెడ్డి**



**చేవెళ్ల, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** తల్లిదండ్రుల తర్వాత ముఖ్యమైన స్థానం ఉపాధ్యాయులదే చేవెళ్ల ఎసిపి కిషన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినులకు నోట్ బుక్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఏసిపి కిషన్ గౌడ్ హాజరైనారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ...మన జీవితంలో తల్లిదండ్రుల తర్వాత ముఖ్యమైన స్థానం ఉపాధ్యాయులదేన్నారు. వారు మనకు చదువుతో పాటు మంచి విలువలు కూడా నేర్పిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు లేకపోతే జ్ఞానం అనే వెలుగు మన జీవితాల్లో చేరేది కాదన్నారు. వారు చూపే మార్గమే మన విజయానికి పునాది అవుతుందని పేర్కొన్నారు. వారి వల్లే మన భవిష్యత్తు అభివృద్ధి దిశగా సాగుతుందని వివరించారు. అందుకే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటామన్నారు. ఆరోజు మన ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతలు చెప్పే ప్రత్యేక రోజని వెల్లడించారు. దేశ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనదని సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పారు. అంతేకాదు ఎన్నో గొప్ప రచనలతో, మాటలతో ఆయన దేశంలోని ప్రజలను ప్రభావితం చేశారని గుర్తు కు చేసుకున్నారు. మార్చలేని గతాన్ని గురించి ఆలోచించకుండా చేతిలో ఉన్న భవిష్య త్తుకై శ్రమించమని ఆయన పిలుపునిచ్చారు. చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ...మన జీవితంలో తల్లిదండ్రుల తర్వాత ముఖ్యమైన స్థానం ఉపాధ్యాయులదే, వారు మనకు చదువుతో పాటు మంచి విలువలు కూడా నేర్పిస్తారన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఇంట్లో తల్లిదండ్రులు తర్వాత.. గురువులే ప్రముఖ పాత్రను పోషిస్తారు. మంచి, చెడు చెప్పి బతుకు బండిని లాగేందుకు అవసర మైన విషయాలను బోధిస్తారు. కొన్నిసార్లు తిట్టి కొన్ని బుజ్జగించి పాఠాలు నేర్పిస్తారు. ఈ సమాజంలో మన పాత్ర ఏమిటో తెలియజేసి ఓ మంచి మనిషిగా తీర్చిదిద్దుతారని వివరించారు. అదేవిధంగా సమాజంలో మంచి పౌరులని తీర్చిదిద్దే గొప్ప బాధ్యతను ఉపాధ్యాయు లు నిర్వహిస్తారు. అందుకే సమాజంలో వారి పట్ల ప్రత్యేకమైన గౌరవం, అభిమానం ఉంటాయని చెప్పారు. తమకు ఓనమాలు నేర్పించిన గురువులను ప్రతి ఒక్కరూ స్మరించుకుంటారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సమస్య,ప్లే గ్రౌండ్ లేదని చెప్పారు.త్వరలోనే మంచినీటి సమస్యను, ప్లే గ్రౌండ్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటాను హామీ ఇచ్చారు. అలాగే ఇక్కడ చిల్డ్రన్స్ పార్కును కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ డైరెక్టర్ జూకన్నగారి లక్ష్మా రెడ్డి, నత్తి కృష్ణా రెడ్డి, కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# బీసీ అభ్యున్నతికి ఎం. మాణిక్ రావు మార్గదర్శి



**తాండూరు, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):** బీసీ వర్గాల అభ్యున్నతికి మాజీ మంత్రి ఎం. మాణిక్ రావు వేసిన బాట నేటికీ మార్గదర్శకమని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎం. మాణిక్ రావు 95వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ, 1978లో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ధైర్యంగా ప్రస్తావించిన మహానుభావుడు మాణిక్ రావు అని, ఆయన ఆశయాలను కొనసాగించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ముక్కుసూటితనం, అవినీతి రహిత రాజకీయ నాయకునిగా ఆయన విశిష్ట స్థానాన్ని సంపాదించారని కొనియాడారు. 1964లో శాసనమండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని, 1969లో తొలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి, అరెస్టై మూడు నెలలు కారాగారవాసం అనుభవించారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన మాణిక్ రావు, పీ.వి. నరసింహారావు, జలగం వెంగళరావు, మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రుల హయాంలో 14 సంవత్సరాలు మంత్రిగా కీలక శాఖలను నిర్వహించారని, మూడు సార్లు శాసనసభ్యునిగా, రాష్ట్ర మంత్రిగా, విధానమండలి సభ్యునిగా ప్రజాసేవలో చిరస్థాయిగా నిలిచారని వివరించారు. ఈ జయంతి కార్యక్రమంలో బీసీ రాష్ట్ర నాయకులు సయ్యద్ షకూర్, మహిళా అధ్యక్షురాలు అనితా, జిల్లా మహిళా నాయకురాలు నర్సమ్మ, ఉపాధ్యక్షురాలు మంజుల, విజయలక్ష్మి, కార్యదర్శి జగదీశ్వరి, బీసీ యువ నాయకులు రాము ముదిరాజ్, మంతటి రాజు, దుబాయి వెంకటేష్, అంజి, నాయీ రాజు, హరిప్రసాద్, విగ్నేష్, ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలతో కొట్టుకపోయిన కల్వర్టు తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు

**మోమిన్ పేట సెప్టెంబర్ 05 (జనం సాక్షి)**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని ఎన్కతల గ్రామ విరాట్ హనుమాన్ జదిగల వాగు పూర్తిగా కొట్టుకపోవడంతో రైతులు, గంగారం వెళ్లే బాటసారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గ్రామ శివారులో జదిగల వాగు వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా కొట్టుకపోవడంతో గ్రామానికి చెందిన 60 మంది రైతులు, గంగారం వెళ్లే బాట సారులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. కల్వర్టు మీదుగా 60 మంది రైతులు తమ పంట పొలాల్లో కూరగాయ పంటలు, వరి, పత్తి, ఇతర పంటలతో సాగు చేస్తున్నడంతో రాకపోకలతో తీవ్ర ఇబ్బందిగా మారింది భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల పొలాలను సందర్శించిన అధికారులు కల్వర్టు వైపు కన్నెత్తి చూడకపోవడం విచారకరమన్నారు ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణానికి నిధులు విడుదల చేసి రైతుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతినిత్యం పొలాలకు వెళ్లే రైతులందరికీ చాలా ఇబ్బందికరంగా మారింది కల్వర్టు నిర్మాణం వెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కల్వర్టు రోడ్డులో వ్యవసాయ రైతులే కాకుండా గ్రామానికి వెళ్లే వాహనదారులు బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కలవట్టు నిర్మాణం లేదా తాత్కాలికంగా రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నాలని  కల్వర్టు నిర్మాణ పనులు త్వరలో పూర్తయ్యేల చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# మొరంగపల్లి గ్రామంలో ఘనంగా వినాయక నిమజ్జనం

**భక్తిశ్రద్ధలతో కోలాటాలు భజనలతో ఊరేగింపు**



**మోమిన్ పేట సెప్టెంబర్ 05 (జనం సాక్షి) :** మోమిన్ పేట మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం అంగడంగా వైభవంగా భక్తిశ్రద్ధలతో కోలాటాలు భజన కీర్తనలతో శుక్రవారం నిర్వహించారు మొరంగపల్లి గ్రామంలో హనుమాన్ మందిరం వద్ద గణేష్ కట్ట దుర్గమ్మ గుడి అంబేద్కర్ యువజన సంఘం మహాదేవ్ టీం ఆధ్వర్యంలో భారీ వినాయకులను ప్రతిష్టించారు ఈ గణనాథులకు భక్తిశ్రద్ధలతో నిత్య పూజలు చేస్తూ అన్నదాన కార్యక్రమాలు రామాయణ పారాయణం హనుమాన్ చాలీసా వంటి కీర్తనలతో నిత్య పూజలు నిర్వహించారు అనంతరం గ్రామపు రాజకీయాలకతీతంగా సామూహికంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ డిసిసి ప్రధాన కార్యదర్శిలు వెంకటేశం మాఅయ్య యాదవ్ పెద్ద గొల్ల మల్లయ్య మహాదేవ్ టీం అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ చాకలి రాజు మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నర్సింలు మాజీ అధ్యక్షుడు వెంకట య్య మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మల్లారెడ్డి మాజీ వార్డు సభ్యులు ఆయా పార్టీల నాయకులు సంఘ సేవకులు హిందూ బంధువులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా గణేశ్ నిమజ్జనం



**దోమ సెప్టెంబర్ 05 జనం సాక్షి. :** దోమ మండల వ్యాప్తంగా గణేశ్ నిమజ్జ నాలు ఘనంగా జరుగుతున్నాయి. గత తొమ్మిది రోజులు భక్తులు పూజలు చేసిన గణనాథుడిని భక్తిశ్రద్ధలతో నిమజ్జనాలు చేస్తున్నారు. శుక్రవారం దోమ మండలంలోని బాస్పల్లి గ్రామంలో గ్రామస్తులు గణేశ్ నిమజ్జన వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు. భక్తి పాటలతో ఆడుతూ పాడుతూ భజనలు చేస్తూ గ్రామంలో చేరువులో వినాయకుడిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకుడిని దర్శించుకున్నారు.

# బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి మాణిక్ రావు మహారాజ్



**తాండూరు సెప్టెంబర్ 5(జనంసాక్షి) :** స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ఎం మాణిక్ రావు మహారాజ్ 95వ జయంతి సందర్భంగా శుక్రవారం తాండూర్ పట్టణం చించోలి రోడ్డు మార్గంలోని మాణిక్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి వర్యులు చందు మహారాజ్ ,మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్ తాండూర్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో సేవ చేశారు.ఎం మాణిక్ రావు అంటే బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి, తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ పోరాటంలో తెలంగాణ కొరకు జైలు జీవితం గడిపిన మహానేత మాణిక్ రావు. అదేవిధంగా ఆయన ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్నప్పుడు తాండూర్ నియోజకవర్గ నలుమూల ఉండే బడుగు బలహీన వర్గాల బాలబాలికలతో పాటు ఉన్నత వర్గాల పిల్లలకు కూడా చదువుకోవడానికి మంచి కాలేజీలు పాఠశాలలో ఉండాలని ఆలోచనతో నాడు తాండూర్ నడిబొడ్డున ఉండే ఇంద్రానగర్ వెళ్లే దారిలో గడ్డమీద ఉండే చిని ఫ్యాక్టరీని ఫ్యాక్టరీ కి సంబంధించిన భూమి కోర్టు జప్తు చేసుకొని ఆ యొక్క భూమిని వేలం పాట వేస్తుందని తెలుసుకొని మాణిక్ రావు మహారాజు కోర్టును ఆశ్రయించి ఆ భూమిని విద్యా వికాస్ ట్రస్ట్ పేరు మీద కోర్టు నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. మాణిక్ రావు ఆశయాలను బతికించాలంటే తాండూర్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి విద్యావికా ట్రస్ట్ భూములను అన్యక్రాంతం కాకుండా కాపాడుకోవాలన్నారు. తాండూర్ నియోజకవర్గ ప్రజల పిల్లల భవిష్యత్తు కాపాడుకుంటే మాణిక్ రావు ఆశయాలను మనము తీర్చిదిద్దినట్టే అని వెల్లడించారు.ఈ జయంతి కార్యక్రమంలో ముస్తఫా పటేల్, సుభాన్ రెడ్డి, రఘు అంబరయ్య, చందు ,మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నోజిగూడలో వన్ మంత్ర యోగా వెల్నెస్ అకాడమీ ప్రారంభం

- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**

**ఘట్కేసర్ సెప్టెంబర్, 05 (జనం సాక్షి) :**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ పోచారం మున్సిపాలిటీ అన్నోజి గూడ సాయి నగర్ కాలనీలోని యూరో కిడ్స్ స్కూల్ సమీపంలో వన్ మంత్ర యోగా వెల్నెస్ అకాడమీని యోగా గురువు రమ్య చక్రవర్తి, మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రమ్య చక్రవర్తి మాట్లాడుతూ, టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. గత 18 సంవత్సరాలుగా యోగా అభ్యాసం చేస్తున్నానని, ఎంత అనుభవం ఉన్నప్పటికీ నిరంతరం విద్యార్థిగా నేర్చుకుంటూ ఉంటానని చెప్పారు. తన యోగా ప్రయాణం కొన్ని సంవత్సరాల క్రితం ప్రారంభమైందని, ప్రస్తుతం తన గ్రూపుల్లో 300 మంది టీచర్లతో 3,000 మంది ట్రైనీలు పనిచేస్తున్నారని, అంతర్జాలం ద్వారా ప్రపంచవ్యాప్తంగా శిక్షణ ఇచ్చానని తెలిపారు.
సైవా సంస్థ నుంచి సౌత్ ఇండియన్ ఉమెన్స్ అచీవర్స్ అవార్డు అందుకున్న రమ్య చక్రవర్తి, మహిళా సాధికారత కోసం చేస్తున్న కృషికి ఈ అవార్డు లభించిందని, యోగా ద్వారా మహిళలు టీచర్లుగా స్థిరపడేందుకు తాను చేసిన ప్రయత్నాలను గుర్తించారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కేరళ, బెంగళూరు, రిషికేశ్ వంటి ప్రాంతాల్లో వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నామని, అందరి కోరిక మేరకు అన్నోజిగూడలో యోగా సెంటర్‌ను ప్రారంభించామని, ఈ కేంద్రం స్థానికులకు మాత్రమే కాక, ప్రపంచవ్యాప్తంగా యోగా కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ యోగా సెంటర్ ద్వారా ప్రపంచం వసుధైక కుటుంబంగా అవతరిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కేంద్రంలో పీసీఓడీ, పీసీఓఎస్, థైరాయిడ్, మైగ్రేన్, సైనసిటిస్, బరువు తగ్గడం, హార్మోన్ల అసమతుల్యత, వంధ్యత్వం, మధుమేహం, నిద్రలేమి, ఆస్తమా, మలబద్ధకం, ఒత్తిడి నిర్వహణ, గర్భధారణ యోగా, లామేజ్ టెక్నిక్, ఊబకాయం వంటి సమస్యలకు పరిష్కారం చూపగలమని రమ్య చక్రవర్తి వివరించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ ఆత్రం, తిరుమలరావు, యోగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నవరాత్రుల ఉత్సవాలు



**కాచిగూడ సెప్టెంబర్ 5( జనం సాక్షి) :** కాచిగూడ చెప్పుల్ బజార్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు కన్నుల పండుగ గా నిర్వహిస్తు న్నారు. నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లడ్డు యాదవ్ కరుణాసాగర్ సన్నీ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు గణేశుని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా లడ్డు యాదవ్ మాట్లాడుతూ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేయడం పుణ్య కార్యమని,ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలని సభ్యులను కోరారు. చిన్ననాటి నుండే ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికను అలవర్చుకోవాలని, గణేష్ ని దయవల్ల గ్రామ ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని ఆయన గణేశున్ని కోరినట్టు తెలిపారు.అనంతరం దాదాపు 5000 మంది భక్తుల కు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా కాచిగూడ చెప్పులు బజార్ లో భక్తులు గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరై గణేషుని ప్రసాధాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు,గణేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఆచార్య ఎంఎల్సీ. కోదండరాం 70వ జన్మదినం సందర్భంగా మాజీ జేఏసీ కన్వీనర్, టీయూఎఫ్ రాష్ట్ర మీడియా కన్వీనర్ దొమ్మాటి కిరణ్ కుమార్ రావు ఆధ్వర్యంలో కోదండరామ్‌ను కలిసి పూల బొకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దొమ్మాటి కిరణ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ బిడ్డ ఎమ్మెల్సీ కోదండరామ్‌కు మంత్రి పదవి ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జేఏసీ నాయకుడు, టీయూఎఫ్ రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్, ఎరువా అశోక్, వీర చారి తదితరులు పాల్గొన్నారు.

**కాప్రా, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):**



## చేవెళ్ల రెడ్డి అసోసియేషన్ వినాయక లడ్డు రూ.16 లక్షలు

**చేవెళ్ల, సెప్టెంబర్ 05 (జనంసాక్షి)**
చేవెళ్ల రెడ్డి అసోసియేషన్ వేలం పాటలో వినాయక లడ్డు ప్రసాదాన్ని రూ. 16లక్షల కు కవాడి తిరుపతి రెడ్డి, జూకన్నగారి శ్రీనివాస్ రెడ్డి, కనకమామిడి మల్లారెడ్డి, కనకమామిడి శ్రీరామ్ రెడ్డి బృందం తీసుకున్నారు.

# మహమ్మద్ ప్రవక్త జీవితం అందరికీ ఆదర్శం



**తలకొండపల్లి సెప్టెంబర్ 05(జనంసాక్షి):** నీతి నిజాయితీకి,భగవంతునిపై భక్తికి,క్రమశిక్షణకు మారుపేరైన మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని ప్రజలందరూ ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఇమామ్ మౌలానా ఇంతియాజ్,మాజీ ఉపసర్పంచ్ అజీజ్ కోరారు.తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని ముస్లింలు మిలాద్-ఉన్-నబీ,ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా అన్న ప్రసాద కార్యక్రమంలో నిర్వహించారు.అనంతరం మాజీ ఉపసర్పంచ్ అజీజ్ మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త,ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను, సోదరా భావాన్ని బోధించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ సయిద్, ఇమామ్ మౌలానా ఇంతియాజ్,జెడ్పి కోఆప్షన్ మాజీ సభ్యులు ముజీబుర్ రహిమాన్,మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, అబ్బాస్, రషీద్, అబ్దుల్ ఖదీర్, కరీం మౌలానా, యూసుఫ్, నయుం, ఆరిఫ్ హైమద్, నయ్యుమ్,సలీం రహమత్, ఇస్మాయిల్, రఫిక్, ఖయ్యూం, సుహాన్, రిజ్వాన్, గౌస్, జాఫర్, ఖవిజానీ, రహీం, అల్తాఫ్, ముజ్జు, ఆరిఫ్, ఆమెర్, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## దేవరయాంజాల్‌లో వినాయకుడికి ఘనంగా శోభాయాత్ర



**శామీర్ పేట్ ( జనం సాక్షి) :** తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవర యాంజాల్ లోని ప్రైమరీ స్కూల్ వద్ద ఇగ్ నైట్ వింగ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి తొమ్మిది రోజుల పాటు భక్తి,శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వ హించారు.శుక్రవారం రోజు నిర్వహించిన లడ్డూ వేలం పాటలో కట్ట బల్వంత్ రెడ్డి 1,20,000 రూపాయలకు లడ్డూను దక్కించుకున్నారు.ప్రతి సంవత్సరం రాత్రి నిర్వహించే కార్యక్రమం ఈ సంవత్సరం ఉదయం నుండే గ్రామ ప్రధాన వీధు లపై శోభాయాత్ర నిర్వహించబడింది.ఈ కార్య క్రమంలో పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి.చివరిగా భక్తిశ్రద్ధలతో వినాయకుని నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ,అల్వాల్ సొసైటీ డైరెక్టర్ నాలుక యాదగిరి ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి ,దేవరయాంజాల్ మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్ ,తూంకుంట మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పట్నం నర్సింహా రెడ్డి, రామాలయం ధర్మకర్తలు భీమిడి సంజీవ్ రెడ్డి, తూంకుంట జగదీష్ గౌడ్ ,మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి, డాక్టర్ సింగం రామరావు, ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,ఇగ్ నైట్ వింగ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు,అన్ని యూత్ ల సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి,పిఎంపి డాక్టర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**తలకొండపల్లి సెప్టెంబర్ 05(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంలో ఆర్ఎంపీ, పిఎంపి డాక్టర్ల సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి అధ్యక్షతన దేవకీ గార్డెన్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని ఆర్ఎంపి డాక్టర్ల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఆర్ఎంపి,పిఎంపి డాక్టర్ల సంఘం నూతన మండల అధ్యక్షులుగా తుమ్మ రమేష్,ఉపాధ్యక్షులు బుర్ర పాండు,ప్రధాన కార్యదర్శి మానేమోని శివకృష్ణ,కార్యదర్శులు రామకృష్ణ,శేఖర్,ప్రచార కార్యదర్శి వెంకటేష్,కోశాధికారి శివకుమార్, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, జగన్, మాణిక్యం, గ్రామీణ వైద్యుల సంఘం గౌరవ అధ్యక్షులు రవి, ప్రసాద్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని శాలువలు పూలదండలతో ఘనంగా సత్కరించారు.అనంతరం గ్రామీణ వైద్యులందరికీ గుర్తింపు కార్డులను అందించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామీణ వైద్యులందరు పాల్గొన్నారు.